అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 04 డిసెంబర్ 2022 పేజీలు : 04

వైకాపా నాయకులకు తీరని భూ దాహం

పెద్దసానివారిపల్లిలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పల్లె, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న పల్లె

- ప్రజలను మభ్యపెట్టేందుకే రాయలసీమ గర్జన
- మూడు రాజధానుల పేరుతో శకుని రాజకీయాలు
- రాష్ట్ర భవిత బంగారు బాటకు చంద్రబాబు సారధ్యమే శరణ్యం
- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో విరుచుకుపడిన పల్లె

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అధికార పార్టీ అధినేత జగన్ పాలనలో వైకాపా నాయకులకు అంతులేని భూ దాహంతో మితిమీరిన ఆగడాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి, పుట్టపర్తి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో శనివారం ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఓడీచెరువు మండల పరిధిలోని టి కుంట్లపల్లి పంచాయితీలోని పలుగ్రామాలలో పల్లె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు అడగడుగునా ప్రజలు పూలమాలలు వేసి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో టిడిపి చేసిన అభివృద్ధిని వివరిస్తూ వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వారి ఆగడాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం కలిగించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టడానికే రాయలసీమ గర్జన పేరుతో కొత్త నాటకానికి వైకాపా ప్రభుత్వం తెర లేపిందని పల్లె యద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఏ మాత్రం ఉన్నట్లయితే ప్రభుత్వం వారిదేనని ఆచరణలో అభివృద్ధి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులకు 5 ఏళ్ల కాలంలో రూ 10.747 కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడచినా ప్రాజెక్టుల నిర్మాణాల కోసం 30 శాతం కూడా ఖర్చుపెట్టని దుస్థితిలో ఉన్నారన్నారు. సీమ అభివృద్ధికి 30 డిమాండ్లతో కూడిన డిక్లరేషన్ టిడిపి సిద్ధం చేసిందని ప్రజల్లోకి తీసుకువెళతామని తెలిపారు. ప్రత్యేక హోదాను గంగలో కలిపి చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి కోసం బుందేల్ ఖండ్ తరహ ప్యాకేజిని తీసుకురావాలని, కేంద్రం విడుదల చేసిన వెనుకబడిన ప్యాకేజి నిధులను సీమ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. సత్యసాయి జిల్లాలోని లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు చెందిన 8 వేల ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీన పరచుకుని విరివిగా పరి శ్రములు నెలకొల్పాలన్నారు. రైతుల కోసం రుద్దు చేసిన డ్రిప్ పరికరాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయాలన్నారు. అలాగే హార్టికల్చర్ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. హంద్రీనీవా కెనాల్ సామర్థ్యం పెంచాలని గాలేరు నగరి రెండవదశ పనులకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. వికేంద్రీకరణ పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే అంశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీబాగ్ వడంబడిక పేరుతో రాయలసీమకు కీడు చేయడమే తప్ప ఏమాత్రం మేలు చేసినట్లు కాదని పల్లె ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా అధికారంలో ఉండి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకుని రాయలసీమ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని పల్లె డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు కావాలంటే చంద్రబాబు సారధ్యమే శరణ్యమని పల్లె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, సత్యసాయి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు రాజారెడ్డి, ఆర్ఎంపి జాకీర్, బిసి సెల్ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజినప్ప, నిజాంవలీ, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, తుమ్మల మహబూబ్‌బాష, బడిశం రామాంజినేయులు, కొండే ఈశ్వరయ్య, జయచంద్రారెడ్డి, పెస్ట్ అంజనేయులు, గంగాద్రి, అంజన్‌రెడ్డి, రంగారెడ్డి, జెరిపిటి ప్రసాద్, మండోజి అరిఫ్‌ఖాన్, బాలక్రిష్ణారెడ్డి, సురేష్, ఇర్షాద్, షబ్బీర్, చాంద్‌బాష, షాను, అంజినప్ప, టిఎన్ఎస్ఎఫ్ రమేష్, చిరంజీవి, మల్లీశ్వరి, కుమారి పాల్గొన్నారు.

బిసిల ద్రోహి జగన్..

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

- మూడున్నర ఏళ్లలో బిసిలకు ఏమి చేశారు..?
- రాయలసీమను ముంచిన వైసీపీ
- జయహో బిసి సభ నిర్వహించేందుకు వైసీపీకి అర్హత లేదు
- బిసిల వెన్నెముక తెలుగు దేశం పార్టీ
- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి

పెనుకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

బిసిల ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, జయహో బిసి సభ నిర్వహించే అర్హత వైసీపీకి లేదని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. శనివారంపట్టణంలోని తెలుగు దేశ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ బిసిల వెన్నుముఖని బిసిల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఎందరో వెనుకబడిన తరగతుల వారిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లినది ఒక తెలుగు దేశం పార్టీనే అన్నారు. బిసిలను వెన్నుపోటు పొడిచిన పార్టీ వైసీపీ పార్టీ అన్నారు. బిసి కార్పోరేషన్ పేరుతో పదవులు కట్టబెట్టి వారిని దిష్టి బొమ్మలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రం నలుగురు రెడ్ల చేతుల్లోనే ఉందనాన్రు. బిసిలను కేవలం ఓట్ల కోసమే ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. రాయలసీమను అన్ని విధాలుగా నాశనం చేసింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లేనని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి పట్టిసీమ ఏర్పాటు చేసి ప్రకాశం బ్యారేజీలో కలిపి ఆ నీటిని ఆ ప్రాంతాలకు వినియోగించుకునే విధంగా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను హంద్రీనీవా ద్వారా రాయలసీమకు తరలించి రైతులకు ఆదుకోవాలని చంద్రబాబునాయుడు సంకల్పఇంచి పట్టి సీమ ప్రాజెక్టు నిర్మించాలన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో అసెంబ్లీలో తీర్మాణం పెడితే జగన్‌మోహన్‌రెడ్డి పట్టిసీమకు నేను వ్యతిరేకమని అడ్డగించారు అన్నారు. చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతారని కియా పరిశ్రమ పెనుకొండలో నిర్మించి ఈ ప్రాంతం అభివృద్ధికి ఆయన కృషి చేశారన్నారు. కియా అనుబంధ సంస్థలో 14 రావాల్సి ఉందని వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లాయన్నారు. ఈ పరిశ్రమలు వచ్చి ఉంటే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య ఉండేదే కాదని ఆయన అన్నారు. చిత్తూరు జిల్లాలో అమరరాజా బ్యాటరీ పరిశ్రమ విస్తరణకు వైసీపీ నేతలు అడ్డుపడటంతో ఈ ప్రాజెక్టు తెలంగాణకు తరలివెళ్లిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ కూడా వైసీపీ ప్రభుత్వం నెలకొల్ప లేకపోయిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరిచి వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రొద్దం నరసింహులు, మునిమడుగు వెంకటరాముడు, కేశవయ్య, రామకృష్ణప్ప, నరహరి, సిద్దయ్య, లక్ష్మినారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు, అశ్వర్థనారాయణ, వడ్డె శ్రీనివాసులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గాయత్రి, పట్టణ కన్వీనర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా కదిరి వైసీపీ రాజకీయం

- టికెట్ల వేటలో అభ్యర్థులెందరో.. ! - సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డికి టికెట్టు దక్కేనా..?

డా.సిద్దారెడ్డి

పవన్‌కుమార్‌రెడ్డి

పూల శ్రీనివాసరెడ్డి

మక్బూల్

ఎస్ఎండి ఇస్మాయిల్

డా.బత్తుల హరిప్రసాద్

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి శాసనసభ నియోజకవర్గం వైసీపీ రాజకీయం రసవత్తరంగా మారింది. ఎన్నికలు ఇప్పట్లో లేనప్పటికీ రాజకీయ వాతావరణం నెలకొంది. అభ్యర్థుల ఎంపికలో సర్వేలు చేస్తూ వడపోత కార్యక్రమానికి వైసీపీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో కదిరి శాసనసభ స్థానానికి వచ్చే ఎన్నికల్లో ఎవరు అభ్యర్థి బరిలో ఉంటారన్నది చర్చనీయాంశంగా మారింది. మైనార్టీ ఓటర్లు కీలకంగా ఉన్న కదిరి శాసనసభ స్థానం టికెట్టు ఎవరికి ఇస్తారన్నది వైసీపీలో హాట్ టాపిక్‌గా మారింది. వచ్చే ఎన్నికల్లో కదిరి స్థానం నుంచి బరిలో దిగాలని వైసీపీ తరుపున పేర్లు వినిపిస్తున్న వారిలో పలువురు ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డితో పాటు వాల్మీకి స్కూల్ అధినేత పవన్‌కుమార్‌రెడ్డి, సిడబ్ల్యూసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి టికెట్లు ఆశిస్తున్నారు. మైనార్టీల తరుపున వ్యాపార వేత్త మగ్బుల్, ఎస్ఎండి ఇస్మాయిల్ పేర్లు వినిపిస్తున్నాయి. బిసిల తరుపున డా.బత్తుల హరిప్రసాద్ టికెట్టు ఆశిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అభ్యర్థుల ఎంపికలో వివిధ సర్వేల నివేదికలు కూడా పరిగణలోకి తీసుకుని ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దింపేందుకు ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సంక్షేమ కార్యక్రమాలు అమలు ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకుని ఎన్నికల్లో గెలుపొందాలని వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ఎమ్మెల్యేలను ప్రజల వద్దకు పంపే కార్యక్రమాన్ని వైసీపీ శ్రీకారం చుట్టి ఆ దిశలో ఎమ్మెల్యేలను జనం వద్దకు పంపుతోంది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు గ్రామాల్లోనూ, వార్డుల్లోనూ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా కదిరి సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిశీలించేందుకు గట్టిప్రయత్నం చేస్తున్నారు. కదిరి పట్టణంతోపాటు మండలాల్లోకూడా పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు యత్నిస్తూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్తున్నారు. డా.సిద్దారెడ్డి సున్నిత స్వభావం గల మంచి వ్యక్తిగా పేరుంది. అదే సమయంలో వైసీపీ నాయకులు తమ సమస్యల పరిష్కార విషయంలో ఎమ్మెల్యే దగ్గరికి వస్తే ఈ పని చేయండని అధికారులకు గట్టిగా చెప్పడం లేదన్న అభిప్రాయం కూడా ఉంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ టికెట్టు కోసం సిట్టింగ్ ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మళ్లీ తనకే టికెట్టు వస్తుందని, విశ్వాసంతో ముందుకెళ్తున్నారు. తలుపుల మండలానికి చెందిన వైసీపీ సీడబ్ల్యూసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, టికెట్టు కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. పూల శ్రీనివాసరెడ్డికి ఎమ్మెల్యే సిద్దారెడ్డికి మనస్పర్ధాలు ఉన్నాయి. ఇద్దరికీ పార్టీలు తగ్‌ఆఫ్ వార్ నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసిలను తలుపుల మండలంలో తమ వర్గానికి చెందిన ఎక్కువ మంది వైసీపీ వారిని పూల శ్రీనివాసరెడ్డి అప్పట్లో గెలిపించుకున్నారు. అయితే ఎమ్మెల్యే సిద్దారెడ్డి చక్రం తిప్పి శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులకు ఎంపిపి పదవి దక్కకుండా తమ వర్గం వారికి ఎంపిపి టికెట్టు దక్కించుకున్నాడన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. శ్రీనివాసరెడ్డి వర్గం బలపడకూడదన్న ఉద్దేశ్యంతోనే ఎమ్మెల్యే సిద్దారెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించి అప్పట్లో ఎంపిపిని కైవసం చేసుకున్నారన్న అభిప్రాయం ఉంది. ఆ సమయంలో పూల శ్రీనివాస్ వర్గం నిరసన కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా కదిరిలో వాల్మీకి స్కూల్ అధినేతగా పవన్‌కుమార్‌రెడ్డికి పేరుంది. వైసీపీలోనే ఉన్నారు. పవన్‌కుమార్‌రెడ్డి కూడా కదిరి టికెట్టును ఆశిస్తున్నాడు. పార్టీలో గ్రూపులు ఏర్పడకూడదన్న ఉద్దేశ్యంతో మిగతా నాయకులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాల్లో మాత్రం స్థబ్దతగా ఉన్నారు. అదే విధంగా కదిరి సీటును మైనార్టీలకు కేటాయిస్తే తమకు అవకాశం కల్పించాలని ఎస్ఎండి ఇస్మాయిల్ ప్రముఖ వ్యాపారి మక్బూల్ పార్టీ ముఖ్యులను కలిసి కోరినట్లు తెలిసింది. కదిరికి చెందిన మక్బుల్ బెంగుళూరులో వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా బాగున్నట్లు, ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసినట్లు తెలియవచ్చింది. వైసీపీలో ప్రారంభం నుంచి ఉన్న ఎస్ఎండి ఇస్మాయిల్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా టికెట్టు వేటలో ఉన్నట్లు తెలుస్తోంది. బిసిలకు అవకాశం ఇస్తే.. ఈ స్థానంలో తనకు అవకాశం ఇవ్వాలని డా.బత్తుల హరి ప్రసాద్ టికెట్టు ఆశిస్తున్నట్లు తెలియవచ్చింది. గత ఎన్నికల్లో కూడా బత్తుల హరి ప్రసాద్ కదిరి టికెట్టు కోసం ప్రయత్నించారు. ఈ విధంగాకదిరి శాసనసభ స్థానం టికెట్టు విషయంలో వైసీపీ రాజకీయ సమీకరణలు రసవత్తరంగా మారాయి. వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్టు తనకే వస్తుంది.. తానే విజయం సాధిస్తానని డా.సిద్దారెడ్డి విశ్వాసం, నమ్మకంతో పార్టీలో అడుగులు వేస్తున్నప్పటికీ నియోజకవర్గాల వారీగా రాజకీయ సమీకరణలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడే చెప్పలేమని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రభుత్వమా.. ప్రజాప్రయోజనాలకు ఏదీ భరోసా..?

- వంకరాజుకాల్వ ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేయండి - పెన్నానదిలో ఇసుక తవ్వకాలను కొనసాగిస్తే త్రాగునీటి ఎద్దడి అనివార్యం

పామిడి, డిసెంబర్ 03 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి పాటుపడుతూ త్రాగునీటి ఎద్దడిని నివారించాల్సిన పాలకులు ఆదిశగా చర్యలు చేపట్టకపోగా ఇసుక రీచ్‌లకు అనుమతులిస్తూ రైతులకు, ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని.. ప్రభుత్వమా.. ప్రజాప్రమోజనాలకు ఏదీ భరోసా.. అంటూ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రశ్నించారు. మండల పరిదిలోని వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్న కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోయి త్రాగునీటి పథకాలకు ముప్పు వాటిల్లి రాబోవు వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి అనివార్యమని వెంటనే ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేసి అక్కడున్న ట్రిప్పర్లు, యంత్రాలను సీజ్ చేస్తూ అందుకు బాధ్యులేన వారిపై కేసులు నమోదు చేసి ప్రజాప్రయోజనాలను కాపాడాలంటూ గ్రామస్థులు, రైతులతో కలిసి టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి శనివారం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ప్రకృతి సంపదను కాపాడాల్సిన ప్రభుత్వం దోచుకోవటానికే ప్రాధాన్యతను ఇస్తుందని ఫలితంగా అధికారులు ఇసుకాసురులకు వంతనపాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు. వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతం ఊటకాలువలకు సమీపంలో ఇసుక తవ్వకాలను చేపట్టరాదని రైతులు హైకోర్టును ఆశ్రయించగా ఇసుక రీచ్‌ను నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని అధికారపార్టీ నాయకులు హైకోర్టు ఉత్తర్వులకు వ్యవతిరేకంగా అక్రమంగా ఇసుక రీచ్‌ను కొనసాగిస్తూ యథేశ్చగా ఇసుకను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలను కొనసాగిస్తే త్రాగునీటి ఎద్దడి నెలకొని భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం కానుందన్నారు. శ్రీ సత్ యసాయిబాబా రూ.కోట్ల నిధులను వెచ్చించి పెన్నానదిలో పైప్‌లైన్ల ద్వార పామిడి, గుత్తి, కర్నూలు జిల్లాకు సైతం త్రాగునీటిని అందిస్తూ వేలాదిమందికి ఉపాదిని కల్పించారని, నదీ పరివాహక ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటిపోకుండా గత టిడిపి ప్రభుత్వం మిడ్‌పెన్నార్ నుండి నియోజకవర్గంలోని మూడు మండలాలకు త్రాగునీటిని అందించే పథకానికి భూమిపూజ చేపట్టిందని తెలియజేస్తూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఈపథకానికి నిధులను విడుదల చేసి పూర్తి చేయాలని ఇదేక్రమంలో శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనా న్నారు. ఇసుక తవ్వకాలను కొనసాగిస్తే భూగర్భజలాలు అడుగంటిపోయి త్రాగునీటి పథకాలు నిర్వీర్యం అవుతాయని తెలిసినప్పటికీ ప్రభుత్వం ఇసుక రీచ్‌కు అనుమతులను ఇవ్వటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. పెన్నానది పరివాహక ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటిపోయి సమీప ప్రాంతాల్లో సాగుచేసిన పంటలకు నీరందక రైతులు ఆత మ్మహత్యలే శరణ్యం అంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక రీచ్‌ను నడిపిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి ఇసుక తరలిపోకుండా పటిష్టమైన విధానాన్ని అమలు చేస్తూ త్రాగునీటి పథకాలను, పెన్నానదిని పరిరక్షించటానికి ఓ కమిటీని రూపొందించి భావితరాల భవిష్యత్తును కాపాడాలని లేనిపక్షంలో రైతులు, ప్రజలతో కలిసి పెద్దఎత్తున్న ఉద్యమిస్తామని పెరుమాళ్ళ జీవానందరెడ్డి హెచ్చరించారు. అనంతరం డిపూ ట్యీ తహాశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డికి డిమాండ్లతో కూడిన వినతీపత్రాన్ని అందించగా స్పందించిన ఆయన ఇసుక తరలింపును నిలిపివేసి ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో వంకరాజుకాల్వ గ్రామస్థులు, రైతులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పెరుమాళ్ళ. సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కేజీబీవీల పర్యవేక్షణ గాలికి...!

- తూతూ మంత్రంగానే జీసీడీవో తనిఖీలు
- ఏ ఒక్క రోజు కూడా కేజీబీవీలో రాత్రి బస చేయని వైనం
- అనర్హులను జీసీడీవో పోస్టులో కొనసాగిస్తున్న వైనం
- తెలిసినా చోద్యం చూస్తున్న విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

తమ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత జీసీడీవోదే. కానీ ఆ జీసీడీవో తూతూమంత్రంగా పర్యవేక్షణ చేయడం వలన కేజీబీవీల్లో వరుస ఘటనలు చోటు చేసుకున్నాయి ఈమె జీసీడీవో పోస్టుకి అనర్హులు అయినప్పటికీ ఆమెను జీసీడీవోగా కొనసాగిస్తుండటం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో జీసీడీవో పోస్టుకు మహిళా హైస్కూల్ హెచ్ఎం, ఎంఈవో స్థాయి అధికారులు అర్హులు. కానీ సోమందేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ రెబెకాను దాదాను రెండు సంవత్సరాలు క్రితమే అధికారులు జీసీడీవోగా నియామించారు. జీసీడీవో తన పరిధిలోని 62 కేజీబీవీలను ప్రతి రోజూ నిత్యం పర్యవేక్షణ చేయాలని, నెలకు 13 రోజులు కేజీబీవీలను తనిఖీలు చేయాలని, నెలలో మూడు రోజులు కేజీబీవీలోనే రాత్రిపూట నిద్ర చేయాలని జాబ్ చార్ట్‌లో వుంది. కానీ ఆ జీసీడీవో వచ్చిన తర్వాత ఏ ఒక్క రోజు కూడా కేజీబీవీలో రాత్రి పూట బస చేయకపోవడం గమనార్హం. ఇక పర్యవేక్షణ, తనిఖీలు కూడా తూతూమంత్రంగా చేయడం వలన పలు ఘటనలు చోటు చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నల్లమాడ కేజీబీవీల్లో ఇన్‌చార్జ్ ఎస్‌వో పలు అక్రమాలకు పాల్పడంతో ఆమెను ఇన్‌ఛార్జ్ బాధ్యతలు నుంచి తొలగించారు. అలాగే పెద్దపప్పూరు కేజీబీవీలో భోజనం నాణ్యత లేదని ఫిర్యాదులు వచ్చాయి. అంతే కాకుండా గుంతకల్లు కేజీబీవీలో అక్రమాలు జరుగుతున్నాయని, భోజనం నాణ్యతగా లేదని తనిఖీకి వెళ్ళిన కోర్టు అధికారులకు విద్యార్థినీలు చెప్పడంతో స్థానిక కోర్టు సుమోటోగా కేసు స్వీకరించి కేసు నమోదు చేసింది. ఈ ఎడాది అక్టోబర్‌లో రామగిరి కేజీబీవీ ఉద్యోగులు డ్యూటీ ఎగొట్టి పేరూరు డ్యాంకి టూరు వెళ్ళడం జరిగింది. అలాగే కదిరి కేజీబీవీలో పది తరగతి చదివే ఓ విద్యార్థినికి బాల్య వివాహం జరిగింది. అంతే కాకుండా గతంలో ఓ సిఆర్‌టి గుమ్మగట్ట కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్‌వోగా పనిచేస్తున్న సమయంలో ఓ విద్యార్థినీ తిరుపతికి వెళ్ళి బాల్య వివాహం చేసుకొని వచ్చిర తర్వాత ఆ అమ్మాయితో తాళిబొట్లు, సెల్‌ఫోన్ దొరికాయి. అలాగే అక్కడే ఇంటర్ విద్యార్థికి టెన్త్ క్లాస్ టిసి ఇవ్వడం గమనార్హం. ఆ ఇన్‌చార్జ్ ఎస్‌వోనే ఏకంగా కేజీబీవీలోనే సంసారం పెట్టింది. అంతే కాకుండా ఈ ఎడాది జూలై 22న పుట్లూరు కేజీబీవీ సాయంత్రం భోజనం తిని విద్యార్థుల అస్వస్థతకు గురైయ్యారు. తాజాగా శింగనమల కేజీబీవీలో శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ వలన విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. ఇక భయటకురాని ఘటనలు కూడా చాలానే వున్నాయి. అలా చెప్పుకుంటూపోతే చాలా ఘటనలే వున్నాయి. ఈ ఘటనలను చూస్తే ఆ జీసీడీవో కేజీబీవీలను ఏమాత్రం పర్యవేక్షణ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా ఎస్‌వోలు ఏదైనా పనిమీద జీసీడీవోకి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయదని, కనీసం మిస్సెజ్ పెట్టినా కూడా రిప్లే ఇవ్వదని, తమ పట్ల దురుసుగా కూడా ప్రవర్తిస్తుందని పలు కేజీబీవీ ఎస్‌వోలు వాపోతున్నారు. ఆమె విజిట్స్‌కి వెళ్ళనప్పుడు జిల్లా సమగ్రశిక్ష కార్యాలయానికి కూడా టైంకి రాదని, ఆలస్యంగా వచ్చి సాయంత్రం గంట ముందుగానే వెళ్ళిపోతుందని సమాచారం. ఈమె బయోమెట్రిక్ అటెండెన్స్‌ని పరిశీలిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు చాలా వున్నాయి. ఈ విషయాలు జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఆమెపై నేటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జీసీడీవో (స్కూల్ అసిస్టెంట్)పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, అలాగే జీసీడీవోగా అర్హత ఉన్న హైస్కూల్ మహిళా హెచ్ఎం, ఎంఈవోలనే నియామించాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో అన్నది వేచి చూడాల్సిందే.

విచారణ చేసి చర్యలు తీసుకుంటాం: సమగ్రశిక్ష డిపిసి యం.వెంకట క్రిష్ణారెడ్డి

కేజీబీవీల్లో ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధా

02ATP27_02ATP27.qxd 03-12-2022 PM 10:52 Page 1

ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- ఉమా మహేశ్వరనాయుడు

మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాబిన్ శర్మ బృందంలోని పరిశీలకులు హాజరు కాగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం మేరకు ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో కూడా అన్ని పంచాయితీల పరిధజలో విజయవంతంగా పూర్తి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు జయప్రదం చేయండి

సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం ప్రాజెక్టు అర్బన్ సెక్టర్ ఎర్రనేల కొట్టాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి గర్భిణి మహిళలు సమయపాలన పాటించి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వాతావరణానికి అనుగుణంగా పరిశుభ్రత పాటించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఎన్ఎం అనిత, అంగన్‌వాడీ కార్యకర్త, నక్కల మమత, ఆయ జయమ్మ లబ్దిదారులు గర్భిణీలు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఉమా మహేశ్వరనాయుడు

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : బెలుగుప్ప గ్రామంలో తిప్పేస్వామి, సుభాషితల కుమారుడు స్వర్ణకుమార్ వెడ్స్ శిరీష వివాహ వేడుకలు పట్టణంలోని ఆర్‌కె గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి హ్వానం మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, మాజీ సర్పంచు రామ్మోహన్ పార్లమెంట్ కార్యదర్శి క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి సత్తి, మున్సిపాలిటీ ఐటిడిపి కోఆర్డినేటర్ వేలూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు ఎక్కడ స్థానం..?
- వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు ఎంపిపి పెద్దన్న

పత్రికా విలేకర్లుతో మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న

బెలుగుప్ప, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజు పత్రికా విలేకర్లం దరితో సమావేశమై నిన్నటిరోజు ఆవులన్న గ్రామంలో సభ స్థలంలో బిసిలకు గానీ, ఎస్సీలుకానీ, ఎస్టీలు కానీ కూర్చో బెట్టకుండా సిసిలు తెలుగు దేశం పార్టీకి ప్రాధాన్యత ఇస్తోందని చెబుతున్నారు తప్పా బిసిలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఖండించారు. బిసిలకు ప్రాధాన్యత ఇస్తోంది వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అని ప్రతిమండలంలోనూ బిసిలకుగానీ, ఎస్సీలకు గానీ, ఎస్టీలకు ఎంపిపి పదవులు, ఎంపిటిసి పదవులు కట్టబెట్టిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని తెలిపారు. మన అనంతపురం జిల్లా జడ్పిటిసి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఇద్దరు ఎంపిలు బిసిలకు చెందిన వారే. ప్రతి దానిలో బిసిలకు ప్రాధాన్యత ఇస్తోంది జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మండలంలో ఏగ్రామానికైనా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న జగన్ మోహన్‌రెడ్డి ఇస్తున్న పథకాలు ముందుంజలో ఉండగా గత ప్రభుత్వంలో పేదలకు ఎలాంటి సౌకర్యాలు కూడాకల్పించలేనిఎమ్మెల్యే పయ్యావులకేశవ్ మూడు సంవత్సరాలు తర్వాత ఆవులన్న గ్రామం, ఎర్రగుడిగ్రామాలలో పర్యటించి ఎన్నికల్లో గెలుపొందడానికి ముందస్తుగా ఓట్లు అడుగుతున్నారు తప్పా బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ఎలాంటిప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండోప్రెసిడెంట్ శివలింగ, సర్పంచు రామిరెడ్డి, కరుణాకర్, బి.పురుషోత్తం, వైస్ సర్పంచు వన్నూరుస్వామి, పాతన్న, రమేష్‌నాయక్, శంకర్‌నాయక్, సాయికుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాలెంటీర్‌కు ఉత్తమ అవార్డ రావడం హర్షనీయం

శాలువాతోసన్మానిస్తున్న వైకాపా నాయకులు

బెలుగుప్ప, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ 10వ వాలెంటీర్ బి.లింగప్ప, మండల స్థాయిలోని జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడం మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎంపిపి పెద్దన్న, కన్వీనర్ శ్రీనివాసులు, శివలింగప్ప, హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో రావడం ఎంతో ప్రతిష్టాత్మకంగా వచ్చిందని, విధుల్లోకూడా పనులన్నీ పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామిరెడ్డి, ఎంపిటిసి ఈశ్వరప్ప, కర్ణాటక రమేష్‌నాయక్, నరగన్న, వన్నూరుసాబ్, వైఎస్ఆర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

చిలమత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త : విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగు జయహో బిసి మహాసభ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను హిందూపురం వైసిపి ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ ఆదేశాల మేరకు చిలమత్తూరులో శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నాగరాజుయాదవ్, సర్పంచులు తిరుమలేష్, మురళి, వీరప్ప, ఎంపిటిసి కొండప్ప, శ్రీనివాస్, ఉప్పల అశ్వర్థప్ప, తర్కారి గంగప్ప, బిసి సెల్ అధ్యక్షులు రమేష్, టేకులోడు స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, మెంబర్ అశ్వర్థప్ప, వెంకటరామప్ప, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

ఎన్ఆర్ కాలనీవాసులకు పట్టాలివ్వండి

డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండలకేంద్రమైన లేపాక్షి సమీపంలోని షాదీమహల్ వద్ద వున్న నీలం రాజశేఖర్‌రెడ్డి నగర్‌కాలనీలో 2013 సంవత్సరంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్మించుకున్న ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ఆధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డికి శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 455-2,1లో ప్రభుత్వ భూమిలో పదేళ్ల క్రితం ఇళ్లను నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఆ కాలనీలో వున్న వారందరూ కూలీ నాలి చేసుకునే వారని శివప్ప తెలిపారు. ఆ భూమి ప్రభుత్వానికి చెందిందన్నారు. అప్పట్లో సిపిఐ పోరాటాలు చేసి చివరకు ఆ భూమిలో నిరుపేదలు కొందరు గుడిసెలు వేసుకోగా మరికొందరు చిన్నపాటిఇళ్లు నిర్మించుకున్నారు. నిరుపేదలు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలివ్వాలని పలుమార్లు విన్నవించకున్నా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ భూమికి సంబంధించిన తగాదా హైకోర్టులో వుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్‌కుమార్, మంజునాథ్, గంగాధర్, పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

బొమ్మనహాళ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఎమ్మార్సిలో శనివారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచు వన్నూరమ్మ, జిల్లా పరిషత్ హైస్కూల్‌ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగుల విద్యార్థులు, విద్యార్థినీలకు దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామన్నారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, శారీరక దివ్యాంగుల పిల్లలకు ప్రతి శనివారం వారి ఇంటి వద్దే ఫిజియోథెరఫీతోపాటు విద్యను అందిస్తున్నామన్నారు. 10వ తరగతి దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వం పరీక్షల్లో రాయితీ అందిస్తోందని 100కి 20 మార్కులు వస్తే ఉత్తీర్ణత పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు సూర్యకళ, సిఆర్‌పి ఇస్మాయిల్, కంప్యూటర్ ఆపరేటర్ మల్లన్న, ఎంఐఎస్ సంజప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల పాదయాత్ర బృందానికి టిడిపి కన్వీనర్ జయప్ప అన్నదానం

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలో హిందూపురం నుండి బయలుదేరిన తిరుమల పాదయాత్ర బృందానికి టిడిపి మండల కన్వీనర్ జయప్ప శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూపురం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో తిరుమల పాదయాత్ర బృందం సభ్యులు దాదాపు 400 మంది హిందూపురం నుండి తిరుమలకు బయలుదేరారు. మధ్యాహ్నం లేపాక్షికి వచ్చిన వారికి జయప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, నాయకులు బేవినహళ్లి ఆనంద్, మారుతిప్రసాద్, నాగలింగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అంగడి అంజి, గంగిరెడ్డి, సదాశివారెడ్డిలతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం
-వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు వన్నప్ప

విరాళం అందిస్తున్న వన్నప్ప

రాయదుర్గం, డిసెంబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు వన్నప్ప విరాళంగా రూ. 1,11,600 విరాళంగా అందజేశారు. రాయదుర్గం తాలుకా అధ్యక్షులు నాయకులు బండి కిష్టప్ప సూచనల మేరకు ఆ సేవా సమితి క్యాదర్శి ఎన్‌టి సిద్దప్పలకు విరాళం అందజేశారు. రాయదుర్గం పట్టణం కోట ప్రాంతంలో నిరా మ్లణంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపంకు దాతలు ముందుకోచ్చి తమ వంతు సహకారంగా విరాళం అందించి భాగస్వాములు కావాల్సిందిగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారుడు, తలారి రాజప్ప, అరేసముంద్రం అధ్యక్షులు దివాకర్, ఉపాధ్యఉలు రాము, నేమకల్ అంజి కమిటి సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వికలాగుల దినోత్సవం

బెలుగుప్ప, డిసెంబర్ 3 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూర్యోదయ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో వికలాంగులందరూ ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. వికలాంగులకు సంబంధించిన చట్టాలను, ఈ ప్రభుత్వం తీసుకురావాలని వికలాంగుల పింఛన్‌ను 6వేలకు పెంచాలని, 2016లో జీవోప్రకారం వికలాంగులకు ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలని లేనిచో రాబోయే ఎన్నికల్లో వికలాంగుల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఆర్డిటి వారు సహకారంతో వికలాంగులకు ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిఓ దుర్గాప్రసాద్, వికలాంగుల సీఓ రమేష్‌నాయక్, వికలాంగుల అధ్యక్షులు మారెన్న, మాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గొట్లూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ధర్మవరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త : ఇటీవలబత్తలపల్లిలో జరిగిన జిల్లా కబడ్డీ జట్టులో పోటీపడి అనంతపురం జట్టుకు రాష్ట్రస్తాయిలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలతంలోని గొట్లూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెచ్ఎం జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రఘునాథరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. అండర్-17 స్కూల్ గేమ్స్‌లోప్రభాస్, అండర్-14 స్కూల్‌గేమ్స్‌లో పవన్‌లు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ పోటీలు అండర్-17 విజయనగరంలోనూ, అండర్14 చిత్తూరు జిల్లాలో జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎంతోపాటు పిడి రఘునాథరావు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

పట్టుబడ్డ వాహనాలు వేలం

వాహనాలు వేలం వేస్తున్న ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి

డి.హిరేహాళ్ డిసెంబరు 3 ప్రభాతవార్త : అక్రమ మద్యం రవాణా కేసుల్లో పట్టుబడ్డ మోటారుసైకిళ్ళను డి.హిరేహాళ్ ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి, ఏఈఎస్ ధనుంజయ ఆధ్వర్యంలో వేలం వేశారు. శనివారం డి.హిరేహాళ్ మండల పోలిస్టేషన్ ఆవరణలో మొత్తం 23 మోటారుసైకిళ్ళు వేలయం వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహనాల వేలంలో మొత్తం అప్ సెట్ ప్రైజ్ రూ.3,31,000లు, ఫికిస్డ్ నగదు రూ.3,61,000లు, జిఎస్‌టీ ద్వారా రూ.64980లు మొత్త రూ.4,25,980లు ఆదాయం పట్టుబడ్డ వాహనాల ద్వారా ఆదయం వచ్చినట్లు ఎస్.ఐ. తెలిపారు.

హనుమత్ వ్రతంకు ప్రత్యేక పూజలు

డి.హిరేహాళ్ డిసెంబరు 3 ప్రభాతవార్త : జిల్లాలో ప్రశిద్ధి చెందిన వ్యాసరాయులు ప్రతిష్టంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం జరుగనున్న హనుమత్ వ్రతంకు ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఈఓ శ్రీనివాసులు ఓ ప్రకటనద్వారా ఆయన శనివారం తెలిపారు. సోమవారం హనుమత్ వ్రతం పురస్కరించుకుని శ్రీ స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషాలంకరణ, సుందర కాండ, పారాయణాలు లాంటివి జరుగుతాయని ఆయన భక్తులకు సూచించారు. అనంతరం హనుమత్ వ్రతంతోపాటు శ్రీరామచంద్రస్వాముల వారి పట్టాభిషేకం, షడక్షరీ మహామంత్రం హావనం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సాయంకాలం ప్రదోషకాలంలో స్వామివారికి ముత్యాల పల్లకి, ఉత్సవం మహా మంగళారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరుగుతాయాని వివిధ రాష్ట్రాల నుంచి ప్రాంతాల నుంచి భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈఓ కోరారు.

అర్హులందరికి ఇళ్ళ పట్టాలు

లబ్ది దారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్న నాయకులు

డి.హిరేహాళ్ డిసెంబరు 3 ప్రభాతవార్త : అర్హులైన లబ్దిదారులందరికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సహకారంతో ఇళ్ళ పట్టాలు మంజూరు చేయించి పక్కా ఇళ్ళు మంజూరు చేయిస్తామని గొడిసెలపల్లి సర్పంచు రాళ్ళ రామల క్ష్మమ్మ తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి, కూడ్లూరు గ్రామాల్లో వైకాపా నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి లతో కలసి అర్హులైన 148 మంది లబ్ది దారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అనిత, పంచాయతీ కార్యదర్శి రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రాస్థులు పాల్గొన్నారు.

బాబురాజేంద్రప్రసాద్ సేవలు మరవలేనివి

బాబురాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న ఉపాధ్యాయులు

డి.హిరేహాళ్ డిసెంబరు 3 ప్రభాతవార్త : మన దేశ మాజీ రాష్ట్రపతి, స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ ముసాయిద తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షులు అయిన డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయులు శంకర్‌గౌడు కొడినియాడారు. శనివారం డి.హిరేహాళ్ మండలంలోని హొసగుడ్డం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాబృందం ఆధ్వర్యంలో డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ జయంతి, జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అరి ంచి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆయన విద్యాభివృద్ధికి ఎంతో ప్రోత్సాహం అందించారని, ఆయన రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఏకైకవ్యక్తని విద్యార్థులు ఇలాంటి మహాను భావులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

విద్యార్థులతో కలసి వికలాంగుల దినోత్సవంపై ర్యాలీ

అంగవైకల్యం ఆత్మవిశ్వాసంకు అడ్డుకాదు : దివ్యాంగులను కించపరచకుండా వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని మండల దివ్యాంగుల అధ్యక్షుడు రాజు పిలుపు నిచ్చారు. హొసగుడ్డం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మండల వైకాపా సోసియల్ మీడియా కోఆర్డినేటర్ మంజునాథ్‌లతో కలసి ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులతో కలసి వారు వికలాంగులను మారుపేర్లతో కించపరచరాదని, సామాజికంగా, వృత్తి పరమైన రంగాల్లో వారిని గౌరవించాలని, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని ప్లకార్డులతో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అశ్వర్థప్ప, రామకృష్ణయ్య, పార్వతి, విజయశాంతి, సునీత, గీత, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్రతో తరలిన భక్తులు

తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 3 ప్రభాతవార్త : గోరంట్ల నుండి తిరుమల తిరుపతి దేవస్థానంకు పాదయాత్రతో దాదాపు 40 మంది భక్తులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్‌లో తిరుమలకు పాదయాత్రలో భాగంగా ఎండాలబండ వీధిలో వున్న బక్కంగోపిస్వామి, రమేష్, సుబ్బరాయుడుస్వామి, నందగోపాలస్వామి, రామకృష్ణ, రవి, నిశిల్, నాగరాజు, విష్ణువర్ధన్, సత్యనారాయణ, గోపాల్, తదితర భక్తబృందం పాదయాత్ర చేపట్టారు. ముందుగా వినాయక దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు, పురుషులు పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్య క్రమానికి అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణస్వామి పాదయాత్రతో వెళుతున్న భక్తులకు తోడుగా వెళుతూ వెంకటేశ్వరస్వామి కీర్తనలతో భజన కార్యక్రమంతో పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషియన్ గోపాల్, గంగరత్నమ్మ, సౌభాగ్యమ్మ, ఆదిలక్షుమ్మ, భారతి, నాగలక్ష్మి, ప్రభావతి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఘంటసాల శతజయంతి ఉత్సవాలు

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : స్థానిక మార్కెట్ మెయిన్‌రోడ్డులో ఆదివారం పద్మశ్రీ ఘంటసాల శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఘంటసాల కల్చరల్, రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజినేయులు, సత్తిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గాయకులతో పాటు కాకినాడ, హైదరాబాద్ నుండి గాయకలు, వాయిద్యకళాకారులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్, కమీషనర్, డిఎస్‌పి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఘంటసాల అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని వారు పేర్కొన్నారు.

కాలినడకన తిరుమలకు 500 మంది భక్తులు పాదయాత్ర

పాదయాత్ర ప్రారంభిస్తున్న దృశ్యం

హిందూపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రసిద్ధ శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయం నుండి శనివారం 500 మంది భక్తులు కాలినడకన తిరుమలకు పాదయాత్రగా బయలుదేరివెళ్లారు. తిరుమల పాదయాత్ర భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాజకీయ సమన్వయకర్త శ్రీనివాసరావు, జెవిఎస్ వెంకటస్వామి, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు పేటా వేంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. పట్టణం నుండి ప్రతి ఏడాది నిర్వహించే పాదయాత్రలో భాగంగా ఈ ఏడాది కూడా వందల మంది పాదయాత్రగా తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

రెవెన్యూ రాయల్స్ విజయం

గెలుపొందిన రెవెన్యూ ఉద్యోగుల జట్టు

హిందూపురం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని ఎంజిఎం క్రీడామైదానంలో రెవెన్యూ రాయల్స్, వార్డు అడ్మిన్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో వార్డు అడ్మిన్లపై రెవెన్యూ రాయల్స్ విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో రెవెన్యూ రాయల్స్ జట్టుకు చెందిన రవిజేత మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. క్రీడాకారులను డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనివత్తిడి నుండి ఆటలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.

అన్నదానానికి టిడిపి నాయకుల విరాళం

హిందూపురంటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి శనివారం పలువురు టిడిపి నాయకులు విరాళాన్ని అందించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, సమన్వయకర్త శ్రీనివాసరావు చేతుల మీదుగా అంబికా లక్ష్మినారాయణ పాటు పలువురు ఒక్కొక్కరు 10 వేల రూపాయల చొప్పున విరాళాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఇ రమేష్, గురుస్వాములు రవిశాగూర్, నాగేంద్ర, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇదేం ఖర్మపై సమావేశం

చిలమత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని పెం ట్రోల్ పంపు వద్ద సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గం సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్రలు హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ప్రతినిధులు, మాజీ డీలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

కణేకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని మాల్యం గ్రామంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించండి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్-2 సుధారాణి

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కొత్త ఓటరు నమోదు పత్రాలు పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్-2

మండల వ్యాప్తంగా అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్-2 నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి సుధారాణి పేర్కొన్నారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని పోలింగ్‌బూత్‌ను, వెస్ట్ నర్సాపురం నాగలగుడ్డం పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ.. ఇంత వరకు 18 సంవత్సరాలు నిండిన కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న వారి వివరాలు అడిగారు. ఈ సందర్భంగా ఈడిటి రామకృష్ణ మాట్లాడుతూ.. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన 384 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఈడిటి రామకృష్ణ తెలిపారు. . కొత్తగా వచ్చిన ఓటరు నమోదు దరఖాస్తులను గరుఢ యాప్‌లో నమోదు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, ఓబిరెడ్డి, సోషియల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యా దినోత్సవం

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

మాట్లాడుతున్న కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. 1946 సెప్టెంబర్ 2వ తేదిన ఏర్పడిన జవహర్‌లాల్ నెహ్రూ తాతా 8లిక ప్రభుత్వంలో డాక్టర్ బాబురాజేంద్ర ప్రసాద్ ఆహార, వ్యవసాయ శాఖకు మంత్రిగా సేవలందించారని, 1947లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన తర్వాత రాజేంద్ర ప్రసాద్ వ్యవసాయ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా అత్యున్నత రాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారని గ్రోమోర్‌ఫుడ్ అనే నినాదంతో మన దేశ రైతుల్లో, సాధారణ ప్రజానీకంలో స్ఫూర్తిని నింపారని, అందుకు గుర్తుగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేరిట డిసెంబర్ 3న జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2015 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేస్తూ వ్యవసాయ విద్యా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోషియేట్ డీన్ డా.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆచార్యులు డా.రామస్వామి, జాతీయ సేవా పథకం అధికారి డా.హరీష్, సహాయ ఆచార్యులు డా.గోవర్ధన్, కళాశాల బోధన సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న

అనంతపురం జిల్లా పరిషత్ హాల్‌లో 63వ దివ్యాంగుల అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల కోసం విహెచ్‌పిఎస్ వికలాంగుల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, కృష్ణ మాదిగ వికలాంగుల కోసం ఎల్లప్పుడు అండగా ఉంటారని ఎవరు అధైర్యపడవద్దని ఆయన అన్నారు. పెన్షన్ 75 రూపాయల నుంచి 3వేలు తీసుకుంటున్నామని అంటే కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్ సూపరింటెండెంట్ రమణ, సిబ్బంది విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నలు, వికలాంగుల లాప్టాప్ ట్రైసైకిళ్లు ఎయిర్ అండ్ ఎడ్స్ తదితర పరికరాలను అందజేశారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

నార్పల రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

మండల కేంద్రంలోని చామలూరు, నిలువురాయి గ్రామాల్లో శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు, జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ ఎర్రినాగప్ప శనివారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. 2019 సంవత్సరం నుండి దరిద్రం పట్టిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎటువంటి అభివృద్ధి దాఖలాలు లేవని బడుగు, బలహీన వర్గాలకు ఎప్పుడూ అన్యాయం జరుగుతోందని గడపగడపకు వెళ్లి తెలియచేశారు. వచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినారాయణ, కుళ్లాయప్ప, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్‌వలి, గూగూడు కుళ్లాయిస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రాజన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటశివ, ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా మద్దతుతోనే సీమకు రాజధాని

- రాయలసీమ ఐక్య కార్యచరణ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ ఐక్య కార్యచరణ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి

వికేంద్రీకరణకు మద్దతుగారాయలసీమలో ఈ నెల 5న జరుగుతున్న రాయలసీమ గర్జనకు లక్షలాదిగా తరలి రండి అని రాయలసీమ ఐక్య కార్యచరణ అధ్యక్షులు విజయ్‌కుమారెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని ఏర్పాటు కావాలి, అన్యాయం జరిగిన సీమ కన్నీళ్లను న్యాయ రాజధానితో తుడవాన్నారు. హైకోర్టుతో ఏమొస్తుందనే అపోహలు అర్థరహితం, న్యాయ రాజధానితో, 9 జాతీయ రహదారులతో అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. 10,500 ఎకరాల్లో దేశంలోనే ఎనిమిదో అతిపెద్ద ఇండస్ట్రియల్‌కారిడార్ వచ్చి, నిరుద్యోగిత సమసిపోతుందన్నార. సీమకు రాజధాని రావాలంటే ప్రతి ఒక్కరి మద్దతు అవసరం. మనందరి భవిష్యత్తు కోసం జరిగే ఉద్యమానికి లక్షలాదిగా రావాలని కోరుతున్నామన్నారు.

అనంతపురంలో ప్రారంభమైన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పలు దృశ్యాలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఆరవ డివిజన్‌లోని నీరుగంటి వీధి వేణుగోపాల్ నగర్ తదితర ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పాదయాత్ర ద్వారా ఇంటింటికి తిరుగుతూ జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో పేదప్రజలు పడుతున్నటు వంటి కష్టాలు, బాధలు, ఎదుర్కొంటున్న దౌర్జన్యాలు, ఆకృత్యాలను గురించి స్వయంగా ప్రజలతో మమేకమై తెలుసుకొంటూ ఒక్క చాన్స్ అని మోసపోయి ఓటేసినందుకు తమ జీవితాలు అంధకారంలోకి నెట్టేశాడని ఇదేం ఖర్మ మాకు ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అంటూ ప్రజలు ప్రభాకర్ చౌదరితో వాపోయారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోబెట్టినప్పుడే మన రాష్ట్రానికి అభివృద్ధైనా, పేదలకు సంక్షేమమైన జరిగేది అని ప్రజలకు వివరించారు అనంతపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, రాష్ట్ర కార్దయర్శిలు ఆదినారాయణ, దేవళ్ల మురళి, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర నాయకులు కూచిహరి, గుర్రం నాగభూషణ, గాండ్ల విశాలాక్షి, స్వప్న, తేజశ్విని, శివబాలా, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ కార్పోరేటర్లు విద్యాసాగర్, దాసరి శ్రీధర్ పావురాల శేఖర్ సరళ చంద్రమౌలి షరీనా ఎల్లట్ల వెంకటస్వామి, రామకృష్ణ రాయల్, రాష్ట్ర నాయకులు ముత్తియార్, లక్ష్మిప్రసాద్ కుంచెం వెంకటేష్, దళవాయి వెంకటనారాయణ, మారెప్ప, సిరిసాల రాంబాబు, కాకర్ల ఆదినారాయణ, టైలర్ శీన పూల బాషా, అజీజ్ గోపాల్‌గౌడ్, మనోహర్, వెంకటేష్ సున్నం శ్రీనివాసాఉలు, నాగరాజనాయుడు, సుధాకర్‌నాయుడు, మనెమ్మ, వసుందర , కృష్ణవేణి దళవాయి మహేశ్వరి, గౌసియా, శోభ, ఆయేష, శ్రీవర్ధన్‌గౌడ్, ఆటో శంకర్,బెస్త అశోక్, గంగరాజు, ప్రసాద్ దబ్బర రాజేష్, బెస్తపవన్, కుళ్లాయప్ప, వద్దే మురళీ తేజా రాయల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన జనసేన నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

విద్యార్థినీలను పరామర్శిస్తున్న జనసేన పార్టీ నేతలు

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు ఫుడ్ పాయిజన్ అయిన శింగనమల కెజిబివి విద్యార్థినీలకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణలు పరామర్శించారు. వారిలో కొంత మందిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి, పావని ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకుని జనసేన పార్టీ నేతలు పరామర్శించారు. అనంతరం పావని ఆసుపత్రిలో ఉన్న 9 మంది విద్యార్థినులకు ప్రభుత్వమే వైద్య సేవలు సమకూర్చాలని డిఎంహెచ్‌ఓని వినతిపత్రం అందజేశారు. అనంతరం డిఎంహెచ్‌ఓ డా.యుగంధర్‌తో కలిసి పావని ఆసుపత్రిలో ఉన్న విద్యార్థినులను పావని ఆసుపత్రి ఎండి డా.గుత్తా రవీంద్ర పర్యవేక్షణలో వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్తకార్యదర్శి ముప్పూరి కృష్ణ, జనసేన నాయకులు సిర్రప్పా భాస్కర్, అజయ్‌కుమార్, నవీన్‌కుమార్, గిరీష్, అరుణ్‌కుమార్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించండి

- రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి

పిల్లల తల్లులకు వైఎస్సార్ బాలామృతం అందిస్తున్న సర్పంచ్,తదితరులు

అనంతపురం రూరల్,డిసెంబర్03ప్రభాతవార్త

అంగన్‌వాడి కేంద్రంకు వచ్చే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ చంద్రబాబు నగర్‌లో గల అంగన్‌వాడి కేంద్రంను సర్పంచ్‌సుగాలిపద్మావతి అంగన్‌వాడి కేంద్రంను సందర్శించి విద్యార్థుల తరగతుల గదులను పరిశీలించి,వారికి విద్య ఏవిధంగా చేబుతున్నారో విద్యార్థులను అడిగిన తెలుసుకుని అనంతరం విద్యార్థులకు వండిన వంటలను పరిశీలించిన భోజనాలు తింటున్న విద్యార్థులను వంటలు ఏ విధంగా ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం బోజనాలు పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులకు ప్రతి రోజు రుచికరమైన వంటలు వండి వారికి పౌష్టికాహార భోజనాలను అందించాలని అంగన్‌వాడి టీచర్‌కు,వంట వారికి తెలిపారు.అంగన్‌వాడి కేంద్రంలో ఏమైన సమస్యలు ఉంటే తమకు తెలియజేస్తే వాటిని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకపోయి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని సిబ్బందికి తెలియజేశారు. అనంతరం పిల్లల తల్లులకు వైఎస్సార్ బాలామృతం వస్తువులు,కోడి గుడ్లు,పాల ప్యాకేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిలు,వార్డు సభ్యులు, మహిళాలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాధికారి నరసింహరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శింగనమల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిత కేంద్రంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం పరుచుకోవాలని, తల్లిదండ్రులు సహకరించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎంఇఓ నరసింహరాజు మాట్లాడుతూ.. భవిత కేంద్రం దివ్యాంగుడైనటువంటి పి.లోకేష్ ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని అతన్ని ప్రోత్సహిస్తూ ప్రత్యేక బహుమతి అందజేశారు. ఈ విద్యార్థి లాగానే పలు రంగాల్లో అభివృద్ధి సాధించినటువంటి దివ్యాంగుల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రంలోని ఐఇఆర్‌పిలు భాగ్యలక్ష్మి, తులసి, ఐఇడిఎస్‌ఎస్‌టీచర్లు యశోధ, రాజేష్, టిఇపి ఆది, ప్రమీళ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి 10 నిమిషాల్లో స్టంట్ అమరిక

-ఎపిలోనే మొట్టమొదటిగా గుర్తింపు -సంక్లిష్టమైన కేసులో సంపూర్ణ విజయం

స్టంట్ అమర్చిన వృద్ధురాలితో కిమ్స్ సవేర వైద్యులు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 03, ప్రభాతవార్త

75 యేళ్ళ వయస్సు దాటిన వారికి స్టంట్లు వేయడం సాంకేతికంగా చాలా సంక్లిష్టం. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా 92 యేళ్ళ వృద్ధురాలికి అనంతపురం కిమ్స్ సవేత ఆసుపత్రి వైద్యులు కేవలం 10 నిమిసాల కాలవ్యవధిలో అత్యవసరంగా స్టంట్ అమర్చి వృద్ధురాలిని ప్రాణాపాయం నుండి కాపాడారు. ఈ వివరాలను ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మూడే సందీప్ వివరించారు. ఇలా అనంతపురం జిల్లా పాపంపేట ప్రాంతానికి చెందిన 92యేళ్ళ వృద్ధురాలు తెల్లవారుజామున 03 గంటల సమయంలో తీవ్రమైన ఆయాసం, గెండెనొప్పితో అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రికి వచ్చారు. వెంనటే ఆమెకు గుండెకు సంబంధించిన పరీక్షలు చేయగా, తీవ్రమైన గుండెపోటు వచ్చిందని, బిపి చాలా తక్కువగా ఉందని తెలిసింది. వెంటనే వెంటిలేటర్ పెట్టి తగిన చికిత్స చేసి బిపిని అదుపులోకి తీసుకువచ్చామని, అనంతరం యాంజియోగ్రామ్ చేసి చూడగా, ఎడమవైపు రక్తనాళం 100 శాతం మూసుకుపోయిందని, దీంతో ఐదు నిమిషాల వ్యవధిలోని ఆమెకు స్టంట్ అమమర్చినట్లు తెలిపారు. దీంతో రెండు రోజుల తరువాత గుండెకు పంపింగ్ పెరిగి రోగి ప్రాణాపాయ స్థితి నుండి బయట పడ్డారన్నారు. ఎప్పటికప్పుడు మందులు వాడుతూ తగిన జాగ్రత్తలు పాటిస్తే ఈమె నిండునూరేళ్ళు బతికే అవకాశం ఉందన్నారు. 90 యేళ్ళు దాటిన వారికి ఇలా స్టంట్ వేయడంతో రాష్ట్రంలోనే తొలిసారని, ఇంతకుముందు 88 యేళ్ళవారికి అమర్చారని, 75 యేళ్ళు దాటిన తరువాత స్టంట్ వేయడం చాలా కష్టమని, అప్పటికే మన శరీరం వయస్సు సంబంధిత మార్పులు చాలా జరుగుతాయన్నారు. రక్తనాళల్లో కాల్షియం పేరుకుపోవడం వల్ల అవి గట్టిబడిపోతాయని, అందువల్ల వాటిలో స్టంట్లు వేయడం చాలా సంక్లిష్టమన్నారు. స్టెంట్ వేసే టప్పుడు చాలా రకాల ఇబ్బందులు వస్తాయని, రక్తనాళాలు గట్టిబడి పోవడం వల్ల లోపలకు వెళ్ళలేక స్టంట్లు తెరుచుకోవడం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. కొన్ని సార్లు రోగి చనిపోవచ్చని, కానీ కిమ్స్ సవీరాలో ఉన్న అత్యాధునిక సదుపాయాల వల్ల ఎంతటి సంక్లిష్టమైన కేసులను కూడా ఛేధిస్తున్నామన్నారు.

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

పరిగి భవిత సెంటర్‌లో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉర్దు స్కూల్ హెచ్ఎం బాబాఫకృద్దీన్, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కృపాసత్యరాజ్, ఐఇఆర్‌టి టీచర్ మమత, ఐఇడిఎస్ఎస్ టీచర్ గాయత్రి, సేవామందిర్ హెచ్ఎం నరసింహమూర్తి, శివాజీ సేవా సమితి చంద్ర తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులను అందరూ ఆదరించాలని, వారి అభివృద్ధికి అందరూ తోడ్పడాలన్నారు. వారికి చేతనైన సాయం చేయాలి కానీ హేలన చేయరాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ సేవా సమితి వారు పిల్లలకు ఆట వస్తువులు అందించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బహుమతులు సైతం అందించారు. ఈ కార్యక్రమంలో మహేష్, గీతాలక్ష్మి, శ్రీనివాసులు, సంతోష్, నాగరాజు, హరిప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ

వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని సాయినగర్ వాస్తవ్యులు భగవంతుని సన్నిధిలో ఉన్నటువంటి కీర్తిశేషులు ఎస్.ఇందిరాబాయి 20వ వర్ధంతి సందర్భంగా, హెచ్‌రాజశేఖర్, రాజేశ్వరి గార్ల 14వ వివాహమహోత్సవం శుభ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి పట్టణంలోని మహిళా నారిశ్రయుల ఆశ్రమంలో ఆదరణ సేవా సమాజ్‌ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు,బ్రీడ్ వృద్ధులకు అందించారు. అత్యంత పవిత్రమైన ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి వారి కుటుంబ సభ్యుల పట్ల భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రారించారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సంబరాల దృశ్యం

ఆత్మకూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని భవితకేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల విద్యాధికారి నరసింహరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేశారు.ఆయన మాట్లాడుతూ ఏపి ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో సదుపాయాలు కల్పించినదని,వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి ప్రసంగిస్తూ వైఎస్ఆర్ ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తున్నారని,అందులో భాగంగా వికలాంగులకు పెన్షన్ 3 వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చెందుతుందన్నారు.పలు ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగుల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సత్యబాబు,ఉపాధ్యాయులు మధుసూదన్‌మోహన్,హెచ్ఎం గంగిరెడ్డి, అరుణకుమారి, షరీఫా,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అంగవైకల్యం అడ్డుకాదు

- దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేసిన పెరుమాళ్ళ

పామిడి, డిసెంబర్ 03 ప్రభాతవార్త

దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేస్తున్న పెరుమాళ్ళ

వికలాంగులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందటానికి అంగవైకల్యం ఏ మాత్రం అడ్డుకాదని టిడిపి సీనీయర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పి.కొండిపురం రోడ్డులో జరిగిన సమావేశంలో పెరుమాళ్ళ జీవానందరెడ్డి దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. వికలాంగుల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని తెలిపారు. అభివృద్ధి చెందటానికి అంగవైకల్యం అడ్డుకాదని పట్టుదలతో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వికలాంగులైన చిన్నారులు వారి తల్లిదండ్రులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతే లక్ష్యం

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

గ్రామపంచాయతీలకు ట్రైసైకిళ్ళను పంపిణీ చేస్తున్న దృశ్యం

పామిడి, డిసెంబర్ 03 ప్రభాతవార్త

గ్రామాల పరిశుభ్రతే ల క్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రైసైకిళ్ళను శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నీలూరు సర్పంచు బెల్లాల ప్రమీల, వైసీపీ నాయకులు బెల్లాల రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమలత, పలు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల వెన్ను విరుస్తున్న అధికార,ప్రతిపక్ష పార్టీలు

ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

బలహీన వర్గాలకు తామే ఛాంపియన్లు అన్నట్లు అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు మోసపూరిత వైఖరి అవలంబిస్తున్నాయని ఆర్పిఎస్ వ్యవస్థాపకులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు విమర్శించారు. శనివారం స్థానిక టవర్‌క్లాక్ వద్ద ఉన్న సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టేందుకు బలహీన వర్గాలను వాడుకుం టున్నాయని మండిపడ్డారు. నిజంగా బిసిల పై ప్రేమ ఉంటే కేంద్రం అమ్మకానికి పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకుండా ఎందుకు అడ్డు చెప్పలేదని ప్రశ్నించారు. యూనివర్సిటీల్లో ఉన్న ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదు,రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగాఉంటే గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఎందుకు భర్తీ చేయ్యలేదని ప్రశ్నించారు. నిజంగా బిసిలపై చిత్తశుద్ధి ఉంటే ఇరవై నాలుగు ఎన్నికల్లో రెండు పార్టీలు బిసి ముఖ్యమంత్రుల అభ్యర్థులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసిల మంత్రులకు స్వేచ్ఛ లేదని, పార్టీలకు వంతు పాడకుండా ప్రజల పక్షాన బిసిల పక్షాన నిలబడాలని హితవుపలికారు.

జగనన్న ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వాలి: సిపిఐ డిమాండు

జగనన్న కాలనిలో పునాదులు చూపుతున్న సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం డిశంబర్ 3 ప్రభాతవార్త

జగనన్న ఇండ్ల నిర్మాణానికి తక్షణమే ఐదు లక్షలరూపాయలు నిదులు మంజూరు చేయాలని సిపిఐ మండల కమిటి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జగనన్న కాలనిలో సిపిఐ మండల కార్యదర్శి మర్రిస్వామి ఆధ్వర్యంలో సిప

ఈనెల 5న కర్నూలో జరగే రాయలసీమ గర్జనను విజయవంతం చేయండి - ప్రభుత్వ విప్ కాపు

పోస్టర్లు విడుదల చేస్తున్న వైసీపీ శ్రేణులు

రాయదుర్గం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాయలసీమ ఆత్మగౌర పోరాటంగా రాయలసీమ వెనుకబాటు తనానికి సంబంధించిన అనేక డిమాండ్లతో ఈనెల 5న కర్నూలులో రాయలసీమ గర్జన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆర్అండ్బి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్లుగా అనేక మోసాలకు గురవుతున్న రాయలసీమ ప్రాంత ప్రజల మనోభావాలను రాయలసీమ వేదికగా స్పష్టం చేయాల్సి ఉంది. మేమంతా ఇతర ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాలని కోరుకునే గొప్ప మనస్సు ఉన్న వాళ్లం, రాజధాని లో త్యాగం చేసిన వాళ్లం, మా త్యాగాలను చేతగాని తనంగా చూడోద్దు. భవిష్యత్ తరాల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థిఇ వచ్చింది. రాయలసీమ ప్రజలందరూ అభివృద్ధి వికేంద్రీకరణ కోరుతున్నారు. రాష్ట్రంలోని 16 వేల గ్రామాల్లోనూ అభివృద్ధిజరగాలి. రాయలసీమ, అమరావతి, ఉత్తరా ంధ్ర లోనూ జరగాలి. అందరూ బాగుండాలి అనే వాదనను ఈనెల 5న కర్నూలు ల్లో జరిగే రాయలసీమ గర్జనలో వినిపించుబోతున్నాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ఇతర మేధావులు రాయలసీమ వాదులందరూ వేలది మందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాపు పిలుపు నిచ్చారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు -ఎమ్మెల్యే

చపుట్టపర్తిటౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని స్థానిక శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సాయినగర్లో గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ నీరు సక్రమంగా పోకపోవడంతో మురుగునీరు నిలుస్తోందని, ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతిని ఆదేశించారు. దళిత కాలనీల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా పారిశుద్ధ్యపనులు చేపట్టాలన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసిపి పార్టీ కార్యాలయంలో కొత్తచెరువుకు చెందిన 140 మందికి ఇంఇ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్పర్సన్ లక్ష్మినరసమ్మ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు సాయిగీత, సూర్యగౌడ్, చెరువు భాస్కర్ రెడ్డి, నాయకులు ఫోటో సాయి, ఎస్టిడి నరసింహులు, కవిత తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పర్యవేక్షణ లోపమే విద్యార్థుల అస్వస్థతకు కారణం

- బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు డిమాండ్

బాధిత విద్యార్థులను పరామర్శిస్తున్న బిజెపి నేతలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ హాస్టళ్లపై ప్రభుత్వ అజమాయిషీ, పర్యవేక్షణ సరిగాలేకుండా నిర్లక్ష్యం వహిస్తుండటం వల్లే హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు విమర్శించారు. శింగనమల కెజిబివి పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన బాధిత విద్యార్థినీలను శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి జిల్లాఅధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు బిజెపి నేతలతో కలిసి పరామర్శించారు. ఘటనకు కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల అస్వస్థతకు నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. సంఘటనలు జరిగిన సమయం లోచర్యలు తీసుకుంటామని, శిక్షిస్తామని హడావుడి చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. విద్యార్థుల కడుపులను వార్డెన్లు కొడుతున్నారని, కమిషన్లకు కక్కృత్తిపడి నాసిరకం సరుకులు, కాలం చెల్లిన వాటిని విద్యార్థులకు పెడుతున్నారని ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనివారుడిమాండ్చేశారు. భవిష్యత్తులోఇలాంటి సంఘటనలు జరగకుండాచూడాలని ఆయనకోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లలిత్కుమార్, మీడియా ఇన్చార్జ్ విశ్వేశ్వర్రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి సూర్య, షబానా, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంతకుమార్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్రెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు చంద్రకళ పాల్గొన్నారు.

శ్రీనెట్టికంటుని హుండీకు ధాతల ధాతృత్వంతో ఐరన్షెడ్

ధాతల ధాతృత్వంతో నూతన ఐరన్షెడ్ నిర్మాణంలో హుండీ ఏర్పాటు

గుంతకల్లు, డిసెంబర్ 03 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో నూతనంగా ఓ హుండీకు ధాతల ధాతృత్వంతో ఐరన్షెడ్ ఏర్పాటు చేశారు. శనివారం దేవస్థానం అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఆలయ ప్రాంగణంలోని శ్రీవారి గర్భాలయం కుడిభాగమున ఓ హుండీ ఏర్పాటుతో భద్రతగా ఐరన్ షెడ్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. సదరు హుండీ ఐరన్షెడ్ నిర్మాణంకు గుంతకల్లు పట్టణ వాస్తవ్యులైన పాటిల్ సరోజమ్మ తనయులు పాటిల్ మల్లికార్జునరెడ్డి, ధర్మపత్ని మాజీ ధర్మకర్త సునీత, పాటిల్ మురళీకృష్ణరెడ్డి ధర్మపత్ని సిరి తదితర కుటుంబసభ్యుల ధాతృత్వంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పనులు నిల్.. మస్టర్లు ఫుల్

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అగళి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అగళి మండలా ధ్యక్షురాలు రేణుకా కామరాజు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశం ఆద్యాంతం రసాభాసగా కొనసాగింది. ఎంపిపి రేణుకా కామరాజు ఒక స్థాయిలో రెచ్చిపోయి తన ఆవేదనను వ్యక్తం చేశారు. మండలంలో ఏం అభివృద్ధి పనులు చేశారని, మేం ప్రజలకు సమాధానంచెప్పాలని, ప్రతిసారి ఎవరి ఒత్తిడికి, ఎవరికి తలొగ్గి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఘాటుగా ప్రశ్నించారు. మూడు నెలలకోసారి ఉత్తుతి సమావేశం జరపడమేనా.. ఈ సమావేశం ఉద్దేశ్యమన్నారు. ఏపిఎంఐపి ఏఓ నరసింహా పనితీరుపై ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచులు ఎంపిటిసిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పించారని ప్రశ్నించగా ఇద్దరికి మాత్రం ఇంత వరకు డ్రిప్ ఇచ్చామని వారు తెలిపారు. ఎవరి మాటలు విని ఇక్కడ ఇలా వ్యవహరిస్తున్నారని ఎంపిపి, జడ్పిటిసి ప్రశ్నించారు. పక్క మండలాల్లో పనులు పరుగెడుతుంటే ఇక్కడ ఏమీ చేయక మమ్మల్ని ప్రజల్లో ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ప్రశ్నించారు. అధికారులు అభివృద్ధి పనులు చేయకుంటే ఎంపిపి రాజీనామాకు సిద్ధమని ఒక సందర్భంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకంలో కోట్లాది రూపాయల పనులు జరిగాయని చెబుతున్నారు కానీ పాత పనులకు మస్టర్లువేసుకుని డబ్బులు స్వాహా చేస్తున్నారని జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు అన్నారు. పనులు జరిగిన నాటికి డబ్బులు ఇవ్వాలి కానీ పాత పనులకు మస్టర్లు వేసుకోవడం ఏంటని సమావేశంలో ఘాటుగా ప్రశ్నించారు. 2023-24కుగాను 11.91 కోట్ల పనులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఏపిఓ సువర్ణ తెలిపారు. గత ఏడాది ఉపాధిహామీలో 4.38 లక్షలు ఖర్చు చేసినట్లు వారు తెలిపారు. ఈ ఉపాధిహామీ పనుల్లో 2023-24లో పెట్టబోయే పనుల్లో 7.14 కోట్లు లేబర్ పనులు, 4.76 కోట్లకు మెటీరియల్ పనులు చేస్తామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు బోగస్ మస్టర్లు వేస్తున్నారని ఉపాధిహామీ పథకం అవకతవకలుగా మారిందని, ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల కన్నా ఎంపిపి, ఎంపిడిఓ హీనంగా కనబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కానీ సమావేశాలు ఎందుకని అన్నారు. గైర్హాజరైన వారికి ఎంపిడిఓ కనీసం షోకాజునోటీసులనైనా ఇవ్వాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వాలెంటీర్లకు ఎంపిడిఓ అంటే అంత చులకనా అని ఎంపిపి అన్నారు. ఎంఇఓ గోపాల్ ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరిస్తున్నారని సభలో తెలిపారు. నాడునేడు పనుల కింద కోట్లాది రూపాయల పనులు జరుగుతున్నా ఎంపిపి, జడ్పిటిసికి సమాచారం అందడం లేదన్నారు. వైఎస్ఆర్ పార్టీలో మండల అధ్యక్షులై మేమే ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సిమెంట్ రోడ్లు, కమ్యునిటీ భవనాలు, తెగిపోయిన కల్వర్టుల మరమ్మత్తు, కొత్తవి వేస్తున్నారా అని ప్రజలు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని ఎంపిపి అన్నారు. మండలంలో 50, 60 ఆవులు వింత రోగంతో మృతి చెందితే వాటిని గురించి పట్టించుకునే వారు లేరని సమావేశానికి వెటర్నరీ డాక్టర్ ఎక్కడో శిక్షణా తరగతులు ఉన్నాయని గైర్హాజరు కావడం ఏంటని ఘాటుగా ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం అధ్వానంగా ఉన్నా ఏజెన్సీలపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. ఎంఇఓ ఎవరి మాటలు వింటున్నారని స్వీపర్లు గురించి చెప్పినా మధ్యాహ్న భోజన ఏజెన్సీ సరిగా లేవన్నా చర్యలు లేవని ఎంపిపి అన్నారు. మండలంలో అన్ని శాఖల వారు అభివృద్ధివైపు మండలాన్ని తీసుకుపోకుండా తూతూ మంత్రంగా సమావేశానికి వచ్చి చేతులు దులుపుకుంటున్నారని గైర్హాజరైన వారికి నోటీసులు ఇవ్వడంతోపాటు వారిపై చర్యలు తీసుకుని రాబోవు 20 రోజుల్లో అభివృద్ధిని చూపకుంటే ఉన్నతాధికారులకు కలెక్టర్లకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని ఎంపిపి రేణుకా కామరాజు అన్నారు. మండలానికి కొత్తగా ఆర్డబ్ల్యూఎస్ పథకం కింద రూ.5కోట్ల పనులు మంజూరు అయినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎఇ తెలిపారు. మొత్తానికి ఆద్యాంతం మండల సమావేశం రసాభాసాగా వాడి వేడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఏఓ శేఖర్ నాయక్, డా.శివానంద, ఏపిఓ శివన్న, ఏపిఎం సురేష్, ఎంపిటిసిలు, సర్పంచులు హాజరయ్యారు.

అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సిఎం జగన్దే..!

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్దిదారులతో సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అర్హతలే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత దేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో శనివారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అమలు అవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సహకారంతో మూడున్నరేళ్లపానలోనే నగరానికి ధీటుగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీలను అభివృద్ధి చేశామన్నారు. టీడీపీ హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలంటే కులాలు, మతాలు, పార్టీలు చూసే వారన్నారు. కేవలం కొన్ని కుటుంబాలకు మాత్రమే టీడీపీ హయాంలో లబ్ది చేకూరేదన్నారు. అందుకు భిన్నంగా నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కులాలు, మతాలు, ప్రాంతాలు చూడకుండా అర్హత ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను గడప వద్దకే చేరువ చేస్తున్నారన్నారు. ఇదే సందర్భంలో స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి చంద్రశేఖర్, ఎంపిటిసిలు నాగేంద్ర, వైసీపీ నేతలు ఉమ్మడి మధన్మోహన్రెడ్డి, జగన్మోహన్రెడ్డి, బి.మధన్మోహన్రెడ్డి, మల్లెల వేణుగోపాల్, పురుషోత్తంరెడ్డి, హాజీ వలి, పెద్ద లక్ష్మినారాయణ, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కాగజ్ఘర్ రిజ్వాన్, కొర్రపాడు హుస్సేన్పీరా తదితరులు పాల్గొన్నారు.

మడకశిర తేదేపాలో వర్గపోరు ముగిసినట్లేనా..

- అధిష్టానం ఇన్చార్జ్ని పక్కన పెట్టేశారా..

ఈరన్న

తిప్పేస్వామి

గుడిబండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త : గత మూడు సంవత్సరాలు గా ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీలో మడకశిర నియోజకవర్గంలో విబేధాలు తారా స్తాయి కి చేరాయి. ఈ క్రమం లో మడకశిర నియోజక వర్గ ఇన్చార్జ్ ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేం తగా వర్గపోరు నడిచింది. తేదేపా అధిష్టానం వీరిద్దరి మధ్య ఎన్నిసార్లురాజీ చేసి ప్రయత్నం చేసినా ఫలితం లేదు. ఈ తరుణంలో వచ్చే సార్వత్రిక ఎన్నికలను తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునా యుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నారు. అధికార వైకాపా పార్టీ అవలంభి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని తేదేపా శ్రేణులకు పిలుపునిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బాదేడేబాదుడే కార్యక్రమా నకి రాష్ట్ర వ్యాప్తంగా మంచి స్పందన లభించింది. కానీ మడకశిరలో మాత్రం మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వేరువే రుగా కార్యక్రమాన్ని నిర్వహించడంతో అనుకున్న స్థాయిలో విజయవంతం కాలేకపోయారు. అదే విధంగా స్థానిక వైకాపా ఎమ్మెల్యే తిప్పేస్వామి పై ఉన్న అవినీతి ఆరోపణలు గురించి ఇన్చార్జ్ ఈరన్న నేరుగా ఎక్కడా మాట్లాడకపోవడం, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అంగన్వాడీ పోస్టుల నియామకాల్లో జరిగిన అవకతవకలపై ఎంఎల్ఎ తిప్పేస్వామిని నేరుగా విమర్శించడం ఇవన్నీ అధిష్టానం దృష్టికి చేరాయో ఏమో నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల జరిగిన మండల స్థాయి అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జ్ల నియామకాలన్నీ అధిష్టానం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గీయులకే కట్టబెట్టడం వారి ఆధ్వర్యంలోనే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రామన్ని నిర్వహించడానికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఆ శిక్షణా కార్యక్రమంలో ఇన్చార్జ్ ఈరన్న కానీ ఆయన వర్గీయులు కానీ కనబడకపోవడంతో ఇక మడకశిర ఇన్చార్జ్ని తెలుగు దేశం పార్టీలో పక్క పెట్టేశారా అనే గుసగుసలు మొదలయ్యాయి.

విభిన్న ప్రతిభా వంతులు సైతం అన్ని రంగాల్లో రాణిస్తుండటం అభినందనీయం

- నగర మేయర్ వసీం

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త : విభిన్న ప్రతిభావంతులు సైతం అన్ని రంగాల్లో రాణిస్తుండటం అభినందనీయమని నగర మేయర్ వసీం కొనియాడారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని శనివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ వసీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతుల శక్తి సామర్థ్యాలు అద్వితీయ మన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఓ భాస్కర్రెడ్డితోపాటు పలువురు కార్పోరేటర్లు, ప్రముఖులు , నాయులు, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ నెట్టికంటుని ఆలయ ప్రాకారోత్సవం

గుంతకల్లు, డిసెంబర్ 03 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శనివారం ఆలయ అధికారుల పర్యవేక్షణలో అర్చక బృందం శ్రీవారి మూలవరులను ప్రత్యేకంగా అభిషేకాల అనంతరం స్వర్ణకవచ వజ్ర కిరీట ధారణతో విశేష పుష్పాలంకరణ గావించి వైధిక పూజలను నిర్వహించారు. శ్రీస్వామివారికి ప్రీతికరమైన వారాలలో ఒకటైన శనివారంను పురస్కరించుకుని సాయంత్రం వారు విశేష అలంకరణ గావింపబడిన ప్రత్యేక పల్లకిపై శ్రీవారి ఉత్సవమూర్తిని ఉపస్థితింపచేసి ఆలయ ప్రాకారోత్సంను భక్తాదుల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ చైర్మెన్ సుగుణమ్మలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ ప్రాకారోత్సవం దృశ్యం.

నేడు 342 జాతీయ రహదారి పనులకు రాష్ట్రపతి శంకుస్థాపన

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లాలో చేపట్టనున్న 342 జాతీయ రహదారికి ఈ నెల 4వ తేదిన ఆదివారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేయనున్నట్లు ఎన్.హెచ్.డివిజన్ అధికారి డి.మధుసూదన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4వ తేదిన విశాఖపట్నంలో నేవీ డే వేడుకలతో పాటు వివిధ కార్యక్రమాలలో రాష్ట్రపతి పాల్గొంటారన్నారు. అనంతరం శ్రీసత్యసాయి జిల్లాలో చేపట్టే 342 జాతీయ రహదారి పనులకు మొదటి విడతగా జిల్లాలో 32 కిలోమీటర్ల మేర ముదిగుబ్బ నుండి పుట్టపర్తి వరకు నిర్మించతలపెట్టిన పనులకు ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటల నుండి 05:00 గంటలలోపు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందులో భాంగంగా బుక్కపట్నం మండలం జానకంపల్లి క్రాస్ వద్ద శిలాఫలకాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించేందుకు ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బసంత్కుమార్, జాతీయ రహదారి అధికారులు పాల్గొంటారన్నారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభమయ్యేందుకు రూపుదిద్దుకుంటున్న పైలాన్

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి-జిల్లా కలెక్టర్

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

ఆలమూరు లే అవుట్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. రూఫ్లెవెల్ వరకు పూర్తయిన ఇళ్లకు తుది మెరుగులు దిదద్దంలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదన్నారు. ఫిననిషింగ్ వర్కులకు చేయగలిగే కూలీల కొరతను అధిగమించే ఆలోచనలు చేయాలన్నారు. యంత్రాలతో పనులు వేగవంతం చేసే ఆలోచన పరిశీలించాలని కాంట్రాక్టర్లను కోరారు. డిసెంబర్ మూడో వారంలో నిర్వహించే జగనన్న ఇళ్ల మెగా గృహ ప్రవేశ కార్యక్రమానికి లే అవుట్ను సిద్ధం చేయాలన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆలమూరు లే అవుట్ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమషనర్ భాగ్యలక్ష్మి, ఆర్డివో మధుసూధన్, తహశీల్దారు శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

వైకాపా పార్టీ అభివృద్ధికి కృషి చేయండి- ఎమ్మెల్యే

గుడిబండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

గుడిబండ మండలం వైకాపా సోషియల్ మీడియా కన్వీనర్గా రామచంద్ర ఎంపికయ్యారు. ఈసందర్భంగా మండల కన్వీనర్, కోకన్వీనర్లుఎమ్మెల్యే తిప్పేస్వామి ఆయన స్వగృహంలో కలిసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసోషియల్ మీడియా కన్వీనర్ రామచంద్ర, సర్పంచు డిఎల్ యంజరేగౌడ్, సింగిల్ విండో అధ్యక్షులుచంద్రశేఖర్, కన్వీనర్ శివరాజ్, వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వైకాపా నాయకులు

కెజిబివి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకుంటాం- జిల్లా కలెక్టర్

భోజనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

శింగనమల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. ఫుడ్ పాయిజనింగ్కారణంగానేపిల్లలు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణఖు వచ్చామన్నారు. స్నాక్స్, ఇతర ఆహార పదార్థాలను పరీక్షల నిమిత్తం పంపామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. శనివారం ఉదయం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. భోజన శాల, వంటగది, విద్యార్థినిల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అస్వస్థతకు గురైన బాలికలందరికీ స్థానిక కమ్యునిటీ ఆరోగ్య కేంద్రం, జిల్లా సర్వజన ఆసుపత్రిలో తక్షణ వైద్యం అందించాలన్నారు.

అయ్యప్ప అన్నదాన సేవలో భక్తుడు సూర్యప్రకాష్

మడకశిర డిసెంబర్ 03 ప్రభాతవార్త;

పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఎన్నోఏళ్లుగా సూర్య ప్రకాష్ (ధర్మవరం సూరి) 41 రోజుల నిత్యాన్నదాన సేవలో తనవంతుగా అన్నదాన సేవలో పాల్గొంటున్నాడు. స్థానికన అయ్యప్ప స్వామి దేవాలయంలో కీ॥శే॥ శ్రీ చలపతి గురు స్వామి ప్రత్యక్షంగా పాల్గొని 2005వ సంవత్సరంలో ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2006లో ఆయన పరమ పదించిన తరువాత ఆయన సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 23వ తేదీన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొనసాగిస్తున్నారు. 2009లో తన వంతుగా మొదటగా సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి) 41 రోజులు నిత్యాన్నా దానంలో భాగంగా ఊరగాయను అందించారు, ఈ కార్యక్రమాన్ని 2009,2010,2011 వరకు ఊరగాయను అందించారు. 2012నుండి2014 వరకు ఊరగాయతో పాటు అరటిపండ్లను 41 రోజులపాటు అందించారు. 2015 నుండి 41రోజుల పాటు నిత్యాన్నదాన కార్యక్రమానికి సరిపడు బియ్యాన్ని అందిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా కార్తీకమాసంలో ప్రారంభమైన 41రోజుల నిత్యాన్నదాన కార్యక్రమానికి బియ్యంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, కిరాణాసరుకులను అందిస్తూ తన భక్తిని చాటుకొంటున్నాడు, సూర్యప్రకాష్ కుమారుడు వెంకట చక్రధర్ సహాయసహకారాలు అందిస్తూ తను కూడా తండ్రి బాటలో నడుస్తున్నాడు. ఎన్నో ఏళ్లుగా అయ్యప్ప ఆలయానికి తన వంతు సేవలు అందిస్తున్న సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి)కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర